# చరిత్రకందని వెంకయ్య

శ్రీ కాసుఖేల సోమేశ్వరరావు

ఆ వూరు అంత పెద్ద పట్నవాసం కాదు. అలాగని కేవలం ఓ చిన్న పల్లెటూరనటానికీ వీల్లేదు. తాలూకా సెంటరుగూడా కావటంచేత మునసబు కోర్టు, పోలీసు తాణా, పెద్ద బస్సు స్టాండు ఇవన్నీ ఉన్నాయి. షుమారు పది పదిహేను కాఫీ హోటళ్ళైనా ఆ వూర్లో కనిపిస్తాయి. వీధి వీధినా రెండు మూడు మంగలిషాపులు, కిళ్లీ దుకాణాలు ఉంటుంటాయి. మచ్చుకు అక్కడక్కడా పెద్దపెద్ద రెండంతస్తుల భవంతులు కనిపిస్తాయి. ఉత్తరపు సరిహద్దున పెద్దబావి పక్కన బ్యాటరీ కరెంటుతో నడపబడే రేడియో అరేంజిమెంటు గల చిన్న పార్కున్నూ, అందులో చిన్న గ్రంథాలయమొకటిన్నీ ఉన్నాయి. వాయవ్యదిశగా ఒక టూరింగ్ టాకీసు కూడా ఉంది. బహుశా దీనిమూలంగానే ఆ వూరు చాలా జనసంకీర్ణంగా కనుపిస్తుంది. చుట్టుపక్కల పల్లెలనుంచి గ్రామస్థులంతా కుటుంబాలు కుటుంబాలుగా తరలి వచ్చి మొదటాట సినిమా చూసుకొని ఆ రాత్రికి ఆ పంచనా ఈపంచనా నడుంవాల్చి పొద్దు పొడవకుండా తమ తమ గ్రామాలకి చేరుకుంటారు. పల్లె ప్రజలకి ఈ వూరు పట్నవాసంగా కనుపించి విస్తుపోతారంటే ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. 'బాలనాగమ్మ'లో నాగేశ్వరావును చూచిన తర్వాత వేమూరి గగ్గయ్యమీద మోజు తగ్గిపోయింది. రాత్రుళ్లు ఆరుబయట కూర్చొని సినిమా తారలను గురించి రకరకాలుగా కబుర్లు చెప్పుకుంటూ ఉంటారు. ఈ 'సినిమా పిచ్చి' పట్టి పని పాటలు మానేసి సాయంకాలం, రాత్రీ సినిమా కేంద్రాలదగ్గర తిరుగాడే కాపురుష్టాళ్ళని చూస్తే ఏదో బాధగా, ఎవరో, ఎవరికో అన్యాయంచేస్తున్నట్టుగా ఉంటుంది. రెండు విభిన్న సంస్కృతుల మధ్య ఆవూరి ప్రజలు నలిగిపోతున్నారు. ఏది నాగరికతో అవగాహన చేసికో నేతాహతు లేదు పాపం. ముందర జాసెడు వసారా, వెనక రత్తుక భటుడులాగా నిక్కి ఉండే పిలక-జుట్టూ, నుదుట నూటపదకొండూ గలిగి సినిమా తారల బుష్ కోటు వేసికొన్న ఆచారిగారి అబ్బాయిని చూస్తే నవ్వాలో ఏడవాలో కూడా తెలియదు. ఇలాంటి 'పట్టణ గ్రామా'ల్లో ఏ స్పెసిమన్ కావాలిస్తే ఆ స్పెసిమన్ దొరుకుతుంది. కేవలం పల్లెజీవనాని కలవాటుపడి 'మారే లోకం' మాయామర్మాలు తెలియని మనుష్యులూ వుంటారు. ఆధునిక యుగం వేసిన హ్యాటు, బూటు, కోటు, నెక్ టైలాంటి స్టాంపులు తగిలించుకొని చలామణీ అయ్యే మనుష్యులూ ఉన్నారు.

ఆ వూర్లో పోలీసు వెంకయ్యని ఒకసారి చూసిన వాడెవడూ మఱిచిపోలేడని జబ్బ మీద దెబ్బకొట్టి చెప్పవచ్చు. వస్తాదులాంటి మనిషి. మొహమంతా కండలు దిరిగి దవడలు ఇరు వైపులా ఉబ్బుకొచ్చి, చదరంగా ఉంటుంది. ఉబ్బెత్తుగా పొదిగిన తెల్లని బుఱ్ఱ మీసాలు మొహాని కెంతో వింతకళ నాపాదిస్తున్నాయి. విశాలమైన నుదురు ముడుతలు పడి కుంచించుకుపోతున్నట్లుగా అగుపిస్తుంది.

తీర్చిదిద్దినట్లుగా, సమానాంతరంగా ఉన్న రేఖలతోటి నొసలు గతజీవితంలోని కష్టసుఖాలన్నీ రికార్డైన గ్రామఫోను ప్లేటులాగా ఉంటుంది. విగ్రహం కనీసం ఆరడుగుల ఎత్తైనా ఉంది. నలభై నలభై యైదేండ్ల వయస్సుంటుంది. దొంగల్ని పట్టుకోడంలో ఆరితేరిన ఘటం పోలీసువెంకయ్య. పదిహేనేండ్లక్రిందట ఉదయగిరికొండల్లో జింకలకోటిగాడు, పగ్గాల అంకడు అనే ఇద్దరు ఘరానా గజదొంగలుండేవాళ్ళట. ఆపేర్లల్లోనే వాడివాడి విశిష్టత కనపడుతుంది. మొదటివాడు తుపాకి గుండుకంటె ముందర పరుగెత్తేవాడు. రెండో దొంగ పగ్గాలతో బిగదీసి కట్టినా రాత్రికి రాత్రే మాయమయ్యేవాడు. ఉదయగిరి, కనిగిరి తాలూకాల్లో ఆ దొంగలపేరుచెప్తే పోలీసులు, అధికారులు హడలెత్తి పోయే వాళ్ళట. ఇలాంటి ఆరితేరిన దొంగలనాయకుల్నిద్దరిని తానెలా పట్టుకున్నదీ పోలీసు వెంకయ్య వర్ణిస్తూ చెప్తుంటే (ముఖ్యంగా మంగలిషాపుల్లో) వినేజనానికి ఒళ్ళు జలదరించేది. ఓపిగ్గా వినేవాడుంటే గంటల తరబడి తన వీరగాథను వర్ణించగలడు వెంకయ్య. ఆవర్ణనతో ఒక వారపత్రికను రెండుమూడు నెలలు నిరాక్షేపణీయంగా నడపవచ్చునని నొక్కి వక్కాణిస్తున్నాను. పోలీసు వెంకయ్య ఆవూర్లో ఇంత చరిత్ర చేసినా చరిత్రకందని కొందర్లో ఒకడై పోయాడు.

ఇతన్ని పోలీసు వెంకయ్యనే పిలుద్దాం. ఎందుకంటే కోర్టులో 'దావాల' వెంకయ్య, బజార్లో, బొరుగులవెంకయ్య, 'పాతూర్లో' బేలుదారువెంకయ్య అని చాలమంది వెంకయ్యలున్నారు. ఇరవైఏళ్ళనుంచి ఇళ్లల్లో శుభకార్యాలైనా, సంతర్పణలైనా, శ్రాద్ధకర్మలైనా గైరుహాజరయ్యే అవధానన్లోకాయన ఉండేవాడు. ఎపుడెవరు ఏమహూర్తాన ఎందుకెలాగ నామకరణం చేశారోగాని 'తద్దినం సుబ్బయ్య' అని వాడుకైపోయింది.

పోలీసు వెంకయ్య చాలా నిక్కచ్చైన మనిషి, కట్టె విరిచినట్టుగా, నిర్మొహమాటంగా తనకు నచ్చిందేదో చేసుకుపోతుంటాడు. అందువల్ల అతని కెక్కువమంది స్నేహితులెవరూ లేరు. మామూలు మనిషైతే అందరూ ఏవగించుకొనేవాళ్ళు. కాని ఎర్రఖుట్టని, లాఠీని చూపి బెదిరిపోతారు. ఇంతవయసొచ్చినా వెంకయ్యకు ప్రమోషన్ గాక పోవటానికి పైనచెప్పిన సుగుణాలే కొంతవరకు కారణాలై యుంటాయి. ఒక రోజు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారి చిన్నబ్బాయి బజార్లో రెండు మూడు మామిడిపండ్లు పట్టుకొని ఉడాయిస్తుంటే వెంకయ్య వెళ్ళి కళ్ళురిమి జైల్లో వేస్తానని బెదిరించాడట. అతని కిదివరకుండే మెరిట్ రికార్డువల్ల ఉద్యోగమూడిపోలేదన్నారు తోటి పోలీసులు.

వచ్చిన కాసిన్ని రూకల్తోనే జీవయాత్రవెళ్ళబోస్తున్నాడు వెంకయ్య. అణాకి, పైసకి చెయిజాపే రకంగాదు. తనెన్ని కల్లుకుండల్ని పట్టుకున్నాడో లెక్కలేదు. రెండేండ్లక్రిందట భార్య చనిపోయింది. ఇరవై అయిదేండ్ల కొడుకొకడున్నాడు. ట్రైనింగ్ చదువుతున్నాడు. కాటికి కాళ్ళు చాచుకొన్న ముసలి తల్లి ఒకర్తె ఉన్నది.

* * *



రెండుమూడు రోజుల్నించి ఊరు ఊరంతా గగ్గోలెత్తిపోతున్నది. ఎక్కడి నుంచో దొంగలమూక వచ్చి పడిందని, ఇళ్ళల్లో సొమ్ముదోచుకుంటున్నారని వింత వింత కథ లల్లి వాగ్వాదాలు చేస్తున్నారు ప్రజలు. నిన్న రాత్రే పూటకూళ్ళ సుబ్బమ్మ ఇంట్లో రెండొందల రూపాయల కిమ్మత్తుగల పెట్టొకటి, రెండు పట్టుబట్టలు, మరచెంబు ఇవన్నీ పోయాయట. పాప మావిడ లబోదిబోమని, ఆ దొంగల్ని నూరు తరాల వెనకటివాళ్ళనీ బూతులు తిడుదూ ఆ పూటకి హోటలు కట్టేశింది. కరణంగారి పెద్దకుమార్తె ఒంటిమీద నగలన్నీ దోచుకొన్నారని మన్నాడు మళ్ళా ఒక వార్త వచ్చింది. ఈ దెబ్బతో ప్రజలు బేజారెత్తిపోయి ఇళ్ళల్లో బందోబస్తు చేసుకున్నారు. ఊరిలో పోలీసుల గస్తీ ఎక్కువైంది. ఇద్దరు ఘూర్కాలు గూడా రాత్రిళ్ళు తిరుగుతున్నారు.

పోలీసు వెంకయ్య ఈ అత్యాచారాల సంగతి విని ఆపాదమస్తకం ఉప్పొంగిపోయాడు. తన ప్రజ్ఞావిశేషాలు ప్రదర్శించటానికి మరో తరుణం దొరికినందుకు భగవంతుణ్ణి అభినందించాడు. యువకావేశంతో ఒక్కసారి వేడిరక్తం నవనాడుల్లో ఉరకలెత్తసాగింది. ఈసారి దొంగను పట్టాడంటే హెడ్‌కానిస్టేబిల్ పోస్టుకు ప్రమోషన్ తప్పదు. ఆ విషయం స్ఫురణకొచ్చేసరికి వెంకయ్యకెక్కడలేని ఉత్సాహం వచ్చింది. తన కారాత్రి డ్యూటీ లేదు. వేషం మార్చెయ్యడంలో మంచి నిపుణత గలవాడు. వెంటనే సివిల్ డ్రెస్ వేశాడు. తలకో పాగా చుట్టి, నల్లటి కోటు వేసుకొని, కాకీనిక్కరు తొడిగి, చంకలో బుజ్జిబద్దలు కొట్టే దుడ్డుకర్ర తగిలించి వెనకటి సంఘటనలన్నీ ఒక్కసారి మననం చేసికొని మీసాలు మెలేశాడు. గడియారం పన్నెండు గంటలు కొట్టింది. ఈ హడావిడికి ముసలి తల్లి లేచి "ఏడకిరా ఈ రేత్రి డూటీ ఉండదా ఎట్టా" అనడిగింది.

"జౌనే" అని ముక్తసరిగా జవాబిచ్చి "నువ్వు తొంగోశే. నీ కేందు కదంతా." అన్నాడు విసుగ్గా.

"కోటిగాడింకా రాలేదు. ఏడకెళ్లాడో ఎత్తికుంక. అమ్మ సచ్చిందన్న సింతైనా లేదాడికి. టయామెంతైం దబ్బాయ్".

"పదిగంటలే.నే నీకేం భయమే గుండె మీద చెయ్యేసుకోని కళ్ళు మూస్కో రెండో ఆట సినిమా కెళ్ళాడులే. "నే నొస్తా" అంటూ గుమ్మం దాటాడు వెంకయ్య. అమావాస్య చీకటి. వెంకయ్య కారునలుపు ఆ నిశీధిలో ఐక్యమైపోయింది. ఊరిచుట్టూ ఒకసారి పచారుచేసి వద్దామనుకొన్నాడు. చెప్పులు కిర్రు కిర్రుమని శబ్దం చేస్తున్నాయి, మళ్ళా వెనక్కుపోయి ఇంట్లో చెప్పు లొదిలేసి బయలుచేరాడు. ఉత్తరాన, కొండదిగువన దొరువు, దానికి షుమారు ముప్ఫైగజాలదూరాన ఒక పాతు పడ్డగుడీ ఉన్నాయి. ఒకసారి ఆ ప్రాంతం పరిశీలిస్తే ఎందుకైనా మంచిదనుకొన్నాడు. బజార్లల్లో గస్తీ తిరిగితే ఏమీ లాభంలేదు. కాళ్ళు పీకుడు తప్ప. ఒక ఘూర్కాని తనతో వెంటబెట్టుకొని ఇద్దరూ బయల్దేరారు. దొరువు గట్టెక్కి నిశ్శబ్దంగా నాలుగు దిక్కులు చూశాడు. ఆ కారు చీకట్లో దూరాన్నుండే కొండ నల్లటి భూతంలాగా కనపడుతున్నాది. వెంకయ్యకి పాము చెవులు, డేగదృష్టి ఉన్నాయి. ఘూర్కా వాడేదో మాట్లాడబోతుంటే నోటి మీద చెయ్యేసి 'ఘుఫ్' అన్నాడు. గాలిలో చిన్న వెలుగొకటి కనపడి టప్పున ఆరిపోయింది. ఒక మనిషి తల స్పష్టంగా కనుపించింది వెంకయ్యకు. నిశితంగా చూసి అతను సిగరెట్టో, బీడీయో కాలుస్తున్నట్టు నిశ్చయంచేసికొన్నాడు. అవ్యక్తి నెమ్మ

ఒక పెద్ద హోటల్లో మిత్ర బృందం ఒకటి అనుకోకుండా ఒకనాటి సాయంకాలం సమావేశమైంది. అందులో ఒక ప్రబుద్ధుడు యింకెవ్వరినీ మాట్లాడనీయకుండా ఎంతసేపూ తాను 'యివి చేసెయ్యగలను; అవి చేసెయ్యగలను' అంటూ తెగ వాగేస్తున్నాడు.

ఈ ధోరణి అంతా చూసి వాళ్లల్లో ఒక బుద్ధిమంతుడికి వొళ్లు మండుకొచ్చి "అది కాదు మిత్రమా! ఇవి చెయ్యగలను, అవి చెయ్యగలను చెప్పకు పోతుంటే యిది ఎప్పటికి తెమలను? అందుకని నువ్వు ఏం చెయ్యలేవో అవే చెప్పరాదూ?" అన్నాడు.

ఆ వాగుడుకాయ ఒక క్షణం ఆలోచించి "అల్లాగైతే సరే! నేను చెయ్యలేని పనుల్లో మొదటిది - ఈ హోటల్ బిల్లు చెల్లించక లేకపోవటం!" అన్నాడు.

# ★ చరిత్రకందని వెంకయ్య ★

దిగా పాడుబడ్డ గుడిలో ప్రవేశించి మాయమయ్యాడు.

వెంకయ్యకు సందేహాలన్నీ తీరిపోయాయి. అర్ధరాత్రి, అమావాస్య చీకట్లో ఇంత నిర్భయంగా ఈ గుడికి వచ్చే వ్యక్తి తప్పకుండా దొంగే అయివుంటాడు. ఘూర్కావాడిని తనతో రమ్మన్నట్టుగా సైగచేసి తప్పటడుగులు వేసుకుంటూ గుడి వెనక్కు చేరుకున్నారు. లోపల ఖంగు ఖంగుమని శబ్దమైంది. ఘూర్కా ఉన్నట్టుండి తుపుక్కున తుమ్మాడు. వెంకయ్య అదిరిపడి గుడిద్వారం దగ్గిరికి పరుగెత్తిపోంచాడు. లోపల వున్న వ్యక్తి 'అవురే రహిమాన్ అవురే' అంటూ నిర్భయంగా బయటికొచ్చి ఎదుట నిలబడిఉన్న ఇద్దరు అపరిచితులను చూసి నిలువునా స్తంభించిపోయాడు. ఒక్క ఉదుటున లంఘించి ఘూర్కావాడు గట్టిగా నడుము వాటేసుకొన్నాడు. వెంకయ్య రెండు చేతులూ విరిచికట్టి ఘూర్కా కప్పగించి ఆ గుడంతా కళ్లతో వెదికాడు. మూలగా ఒక మూటున్నది. దాంట్లో ఏవో నగలు నాణ్యాలు, ఉన్నట్టుగా తోచి నిక్కరు జేబులో భద్రం జేశాడు. "క్యోం సే తుమ్, సువర్ కా బచ్చా" అని వెంకయ్య బయటికొచ్చి ఆ వ్యక్తిని పరిశీలనగా చూశాడు. మరుక్షణంలో ఆ వ్యక్తి తల వొంచేసి నిశ్శబ్దంగా ఏడిచాడు. "తాణాకు పద. ఇవేనా, ఇంకేమైనా గుళ్లో వున్నయ్యా" అని గదమాయించాడు. జవాబు లేదు. వెంకయ్య దార్లో తన ప్రశ్నలకి జవాబు లేకపోయేసరికి రెండు తాపులు కూడా తన్నాడు. అప్పటికీ ఆ వ్యక్తి నోరు మెదల్చకుండా తల వంచేసి నడుస్తున్నాడు.

రెండో ఆట సినిమా వదలిపెట్టేరు. జనం నానా రచ్చ, ఆర్భాటం చేస్తూ బయటికి వచ్చింది. పోలీసు వెంకయ్య, ఘూర్కా ఎవరినో పట్టుకొస్తున్నట్టు చూసి అందరూ పరుగెత్తి చుట్టూ మూగారు. వెంకయ్య పంచాయితీబోర్డు పెట్రొమాక్సు దీపం వెలుతుర్లో ఆ వ్యక్తి మొగం జుట్టుపట్టుకొని పైకెత్తాడు. 'నీవా' అని నిర్ఘాంతపోయి "ఘూగాడైకొడకా, చావు" అంటూ ఎడంకాలితో ఎగిసి గుండెమీద తన్నాడు.

మన్నాడు జైల్లో కొడుక్కు పహారా ఇచ్చే పోలీసు వెంకయ్యని చూడటానికి జనం విరగబడివచ్చింది. ★

# ★ కామెడీలో ట్రాజెడీ ★

(14-వ పేజీ తరువాయి)

అయ్యరూ. తలుపు తీస్తావా, రాళ్లెయ్యమన్నావా?

(ముసుగువిగ్రహం వొత్తిగిలుతుంది. ఒకటోరాయి మంచానికీ రెండోరాయి తుంటికీ మూడోరాయి కంటికీ తగుల్తాయి. వెంటనే విగ్రహం లేస్తుంది. మంచం కిర్రుమంటుంది. మ్యూజిక్ డైరెక్టరు యుద్ధవిజయ గీతం ట్యూన్ వేస్తాడు)

అయ్యరు: (తలుపు తియ్యకుండానే) ఎవడురా వాడు! రాళ్ళు మీదమీదకు రువ్వినాడు! నడురాత్రి సమయమే! ఎవ్వడురా ఆ పైత్కారి! ఎవ్వడురా ఆ ముశ్కాళ్!

(తలుపు 'ధన్'మని తెరుచుకుంటుంది. అయ్యరు వరండాలో కొస్తాడు.)

అయ్యరు: (కంటిన్యూటీ పోకుండా) ఎవ్వడురా ఆ యిడియట్! ఎవ్వడురా ఆ ఫూల్!

నాయుడు: ఒరేయ్, మాటలు సరిగ్గా రానీయ్. పైత్కారీ, ఫూల్ అంటే పీక నొక్కెయ్యగలను. ఏమిట్రా నీ నాటకం. ఇంతమందికి మెలకువవొస్తే నీకు రాలేదేం? ఇడియట్!

అయ్యరు: ఏమి చేస్తువురా డామిట్! మెడపట్టి పూడుస్తును!

(ఇక్కడ ఒక చిన్న స్టంటు చేయించాలి. స్టంటు లేకపోతే సినీమాలకి డబ్బు రాదంటారు పెద్దలు, అంటే డైరెక్టర్లు. అయితే స్టంటు మోడరన్‌గా వుండాలి, కత్తులూ, కటార్లూ, తుపాకులూ, బందూకులూ ఏమీ వొద్దు. పోతన్నగారన్నట్టు "సహజంబులగు కరాంజలులు లేకున్నవే?" వొట్టి చేతులతో నే.)

(యుద్ధం తీవ్రంగా జరుగుతోంది. అయ్యరు అలిసిపోయాడు. అయ్యరు తల నాయుడి చేతిలో వుంది. ఈ సందర్భంలో వెంగళప్ప కాంప్‌కాట్‌కి తగులుకున్న గొడుగుకామ అయ్యరుకి అందిస్తాడు. అయ్యరు కర్ర తీసుకుని 'థాంక్స్' చెప్పి ఆ కర్రతో నాయుడిని కొడతాడు గట్టిగా. నాయుడు "అమ్మో" అంటాడు.)

(జనం చూసి ఆశ్చర్యపోతారు.)

గీతారావు: ఆ దేమిట్రా, నీకోసం యుద్ధం చేస్తున్న నాయుడికెదురు తిరిగావు?

ఆచారి: లేకపోతే అయ్యరు తరవాత వాడిని తన్నడూ!

నాయుడు: (వెంగళప్పకేసి చూసి) *You too Brutus!* హతోస్మి, హతోస్మి. (అంటూ పరిగెడతాడు అయ్యరుని తప్పించుకుని. అయ్యరు వెంటబడతాడు. ముందు నాయుడు, వెనక అయ్యరూ. రెండు సెకన్ల తరవాత అయ్యరు వెనక్కి తిరుగుతాడు.)

(అవతల చీకటి. అమావాస్య. అర్ధరాత్రి. "ఢా ఢా ఢా ఢా" ఉక్కు మెరుగు. "ఫీ ఫీ ఫీ ఫీ" నాయుడిగొంతు. ఫేడవుట్. గడియారం ఠంగు ఠంగున రెండు కొడుతుంది.) ★